NS – 117

# I Semester B.A./B.Sc./B.Com./B.B.A./B.C.A./B.H.M./B.Sc. (FAD) Examination, Nov./Dec. 2016
## (Freshers+Repeaters) (2014-2015 and Onwards) (CBCS)
## LANGUAGE TELUGU – I
## Classical Poetry, Prose and Grammar

Time : 3 Hours  Max. Marks : 70

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయునది. (10×1=10)

1) నన్నయ ఎవరియాస్థానమున నుండెను.
   1) మనుమ సిద్ధి  2) రాజరాజ నరేంద్రుడు
   3) ప్రోలయ వేమారెడ్డి  4) శ్రీకృష్ణదేవరాయలు

2) 'గో వ్యాఘ్ర సంవాదము' పద్య భాగమును రచించిన కవి.
   1) నాచన సోమనాథుడు  2) శ్రీనాథుడు
   3) అనంతామాత్యుడు  4) ఎఱ్ఱన

3) తిక్కనకు గల బిరుదము
   1) కవిసార్వభౌముడు  2) కవిబ్రహ్మ
   3) ఆదికవి  4) శబ్దశాసనుడు

4) శ్రీనాథుడు ఏ కాలమునకు చెందినవాడు ?
   1) 1180 – 1470  2) 1080 – 1140
   3) 1380 – 1470  4) 1500 – 1600

5) 'ఇంత నిష్కపటుల నిట్టి ధీరమతుల నెఱుగ నేను' అని పలికినది.
   1) సింహము  2) పులి
   3) దూడ  4) గోవు

6) చంపకమాలకు గల గణములు
   1) భరనభభరవ  2) మసజసతతగ
   3) సభరనమయవ  4) నజభజజజర

7) 'తెలుగు సామెతలు' పాఠ్య భాగమును రచించినది.
   1) జి.వి. కృష్ణారావు  2) అప్పజోడు వెంకట సుబ్బయ్య
   3) నాయని కృష్ణకుమారి  4) రాయప్రోలు సుబ్బారావు

8) జి.వి. కృష్ణారావు రచన

1) షట్పది
2) వ్యాసమంజరి
3) చైత్రరథం
4) రామాయణ పాత్రలు

9) రాయప్రోలు సుబ్బారావు రచించిన మీ పాఠ్యభాగము

1) తెలుగు సామెతలు
2) కవిత్వాభిరుచులు ప్రాతవీ-క్రొత్తవీ
3) కన్ను
4) వేమన

10) లతాలిటపమున ఏ కావలి తగులు కొన్న దన్న మిషత్ ఊర్వశి చూచిన యోర చూపు ఎవరి హృదయమును కలవర పెట్టినది ?

1) ఇంద్రుడు
2) చంద్రుడు
3) మన్మథుడు
4) పురూరవుడు

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయునది. **(3×4=12)**

1) శతపుత్రులు గల ధన్యులకైన ననిష్టుడగుతనూజుడు గలడే.

2) మటికల్లపై మాంసము లొండుచోట ?

3) వారణాసిపై గ్రోధించిన విశ్వ భర్త కోపింపడొకో ?

4) నోటి నవ్వుకంటె కంటి నవ్వు తీవ్రమైనది.

5) ఆ మహానుభావుడు ఆంధ్రులకు పాస్యుడు అమృతప్రదాత.

III. ఈ క్రింది ప్రశ్నలలో **పద్యభాగము** నుండి ఒక దానికి **గద్యభాగము** నుండి ఒక దానికి సమాధానము వ్రాయునది. **(2×8=16)**

**పద్యభాగము**

1) భీముని బలపరాక్రమములను వివరించునది.

2) గో వ్యాఘ్ర సంవాదము వివరించునది.

**గద్యభాగము**

3) తెలుగు సామెతలను వివరించునది.

4) కంటి చూపును వివరించునది.

IV. ఈ క్రింది ప్రశ్నలలో **పద్యభాగము** నుండి **రెండింటికి గద్యభాగము** నుండి **రెండింటికి** సంక్షిప్తముగ సమాధానము వ్రాయునది. **(4×3=12)**

**పద్యభాగము**

1) వినత, కద్రువలు పన్నిదమాడిన విధము వివరించునది.

2) పార్వతీదేవి వ్యాసునకు భిక్ష పెట్టిన విధము వివరించునది.

3) గోవు తెగువకు ఆశ్చర్యపడి పులి పలికిన పలుకులను వివరించునది.

గద్యభాగము

4) వేమన వర్ణ వ్యవస్థను ఖండించిన విధము వివరించునది.

5) ఆంధ్ర కవుల కవిత్వాభిరుచులను పేర్కొనునది.

6) తిక్కన కంటి వర్ణనలను వివరించునది.

V. ఈ క్రింది పద్యములలో **ఒక** దానికి భావము వ్రాయునది. **(1×5=5)**

1) ఎట్టు పురాణముల్ దియు సెన్మిది జెప్పితి ? వెట్టు వేదముల్
గట్టితి వేర్పఱించి ? నుడి కారము సొంపెసలారా భారతం
బెట్టు రచించి ? తీవు బుషివెట్టయి ? నొక్కడినంబు మాత్రలో
బొట్టకు లేక తిట్టెదవు పుణ్యగుణంబుల రాశి గాశికిన్ ?

2) మును మును బుట్టె నాకు నొక ముద్దుల పట్టి, యతండు పుట్టియే
డెనిమిది నాళ్ళ పాటిగల, డింతియ పూరియు మేయనేర, డే
జనికడు పొరజన్ గుడిపి చయ్యన వచ్చెద, నన్ను బోయి ర
మ్మని సుకృతంబు గట్టి కొన వన్న ! దయాగుణముల్ల సిల్లగన్.

VI. a) ఈ క్రింది వానిలో **మూడింటికి** వ్యాకరణ కార్యములు వ్రాయునది. **(3×3=9)**

1) ఇట్లనియె

2) ఎఱిగి యెఱిగి

3) నెమరు పెట్టు

4) తోరపు భీతి

5) అమ్మాట

b) ఈ క్రింది పద్య పాదమునకు గణ విభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్య పాదమో తెలుపునది. **(1×3=3)**

వీకన్ వేళ యతిక్రమించె గుడువన్ విచ్చేయుమా! క్రమ్మఱన్.

c) ఈ క్రింది పద్యము నందలి **అలంకారమును** వివరించునది. **(1×3=3)**

అనిన బులి గోవు పై నె
త్తిన కేలును, భీషణాకృతియు బటమున వ్రా
సిన చిత్తరు రూపు విధం
బున ఖచరుల కద్భుతంబు పొదలగ నుండెన్.

# I Semester B.A./B.Sc./B.Com./B.B.A./B.C.A./B.H.M./B.Sc. (FAD) Examination, Nov./Dec. 2015
## (Freshers + Repeaters) (2014-2015 and Onwards Scheme) (CBCS)
## LANGUAGE TELUGU – I
## Classical Poetry, Prose and Grammar

Time : 3 Hours  Max. Marks : 70

I. క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయునది. **(10×1=10)**

1) నన్నయకు గల బిరుదము.

1) కవిసార్వభౌముడు  2) కవిబ్రహ్మ

3) ఆదికవి  4) ఆంధ్ర కవితా పితామహుడు

2) 'మాతృశాపము' ఏ గ్రంథము నుండి గ్రహింపబడినది ?

1) మను చరిత్ర  2) ఆంధ్ర మహాభారతము

3) ఆంధ్ర మహాభాగవతము  4) శృంగార నైషధము

3) శ్రీనాథుని కాలము

1) 1380-1470  2) 1225-1325

3) 1430-1450  4) 1545-1600

4) అనంతా మాత్యుడు రచించిన గ్రంథము

1) వసుచరిత్ర  2) మనుచరిత్ర

3) శృంగారనైషధము  4) భోజరాజీయము

5) 'తెలుగు సామెతలు' పాఠ్యభాగకర్త

1) రాయప్రోలు సుబ్బారావు  2) దేవులపల్లి కృష్ణశాస్త్రి

3) నాయని కృష్ణకుమారి  4) జి.వి. కృష్ణారావు

6) భావ కవితాపితామహుడుగా ప్రసిద్ధికెక్కినవారు

1) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
2) రాయప్రోలు సుబ్బారావు
3) పుట్టపర్తి నారాయణాచార్యులు
4) దేవులపల్లి కృష్ణశాస్త్రి

7) జి.వి. కృష్ణారావు రచించిన మీ పాఠ్యభాగము పేరు

1) వేమన
2) తెలుగు సామెతలు
3) కన్ను
4) నన్నయ – చిన్నయలు

8) "నీదు దలగాచెన్ ధర్మమీ ప్రొద్దు" అని చెప్పినది

1) సింహము
2) కుందేలు
3) గోవు
4) పులి

9) ఉన్న ఊరు, కన్న తల్లి ఒక్కరూపని చెప్పినది

1) శివుడు
2) పార్వతి
3) లక్ష్మీదేవి
4) బ్రహ్మ

10) ఆశ్రమాలు మహానగరాలుగా మారలేదా ? ఈ వాక్యము ఏ పాఠ్యభాగములోనిది ?

1) కన్ను
2) మాతృశాపము
3) కవిత్వాభిరుచులు ప్రాతవీ క్రొత్తవి
4) వ్యాసుని కోపము

II. క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయునది. **(3×4=12)**

1) మత్తునను వధింపంగ రక్కనునకు వశంబే.
2) అట్లుగాక యవ్వనితయు దల్లిగాదె ?
3) మనమే పాపాత్ముని ముఖంబు నీక్షింతిమో ?
4) ఆమెది మాటలేని మధురమైన చూపు.
5) ఒక కులం కంటే మరొక కులం ఉత్తమమని చెప్పడం అర్థరహితం.

III. క్రింది ప్రశ్నలలో పద్యభాగము నుండి **ఒకదానికి** గద్యభాగము నుండి **ఒకదానికి** సమాధానము వ్రాయునది. **(2×8=16)**

**పద్యభాగము**

1) ఆవుకి పులికి జరిగిన సంభాషణను వివరించునది.
2) వ్యాసుని విశాలాక్షి విశ్వనాథులు శిక్షించిన విధము వ్రాయునది.

**గద్యభాగము**

3) 'కన్ను మానవుని మనస్సునకు సింహద్వారము' వివరించునది.
4) ఇల్లాలికి సంబంధించిన సామెతలను వివరించునది.

IV. క్రింది ప్రశ్నలలో పద్యభాగము నుండి **రెండింటికి** గద్యభాగము నుండి **రెండింటికి** సంక్షిప్తముగా సమాధానము వ్రాయునది. **(4×3=12)**

**పద్యభాగము**

1) బక వధననుసరించి తల్లిదండ్రులను కుమార్తె ఊరడించిన విధము పేర్కొనునది.

2) కద్రువకు, ఆమె కుమారులకు జరిగిన సంభాషణను వివరించునది.

3) విప్రవరుని హోమధేనువు ఎటువంటిది వివరించునది.

**గద్యభాగము**

4) వేమన భావాభివ్యక్తిని వర్ణించునది.

5) రెడ్డి రాజుల వైభవమును వివరించునది.

6) ఆడబిడ్డ తోడికోడళ్ళ సామెతలను తెలుపునది.

V. క్రింది పద్యములలో **ఒకదానికి** భావము వ్రాయునది. **(1×5=5)**

1) ఛాత్రుల్ పైల సుమంత జైమినులు వైశంపాయనుండాదిగా
బాత్రంబుల్ ధరియించి యన్నిదెసలన్ భైక్షంబువేడంగ, న
క్షత్రాధీశ్వర మౌళి పట్టణమునంగాశిందలంప న్మహా
చిత్రం బోగిర మబ్బదయ్యె ఋషికింజేకూర దయ్యెందుదిన్.

2) "కొడుకు దలంచి నీవు గడు గొందల మందగ జూచి గోవ ! ని
న్విడిచిన నాకటం దనువు నిల్వదునాకు, గృహంబుజేరియే
తడవుకు గానిరావో, శపథంబులు పల్కక నమ్మజాల – నా
వుడు బులిజూచి గోవు" వినవో మదిలో ననుమాన మేటికిన్.

VI. a) క్రింది వానిలో **మూడింటికి** వ్యాకరణకార్యములు వ్రాయునది. **(3×3=9)**

1) అసత్యమాడిన

2) బాధమొనర్చు

3) నిట్టూర్పు

4) పాటిగలదె

5) అప్పులి.

b) క్రింది పాదమునకు **గణ** విభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపునది. **(1×3=3)**

పోలగ ధర్మశీలుడయి భూరి బలాధికుడైన ధారుణీ.

c) క్రింది పద్యము నందలి **అలంకారమును** వివరించునది. **(1×3=3)**

పడిన యామిషంబు పక్షులపేక్షించు
నట్లు, పురుషహీనమయిన యువతి
జూచి యెల్ల వారు జులుక నపేక్షింతు
రిదియుబాప మనక హీనమతులు.